



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, అక్టోబరు 1, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## అమరుల త్యాగాలతో సొంత విమానాలా?

**చర్ల గూడెం ప్రాజెక్టులో బీసీల వాటా ఏది?**

**బీఎస్పీకి ఆదరణ... తట్టుకోలేక అబద్ధపు ప్రచారాలు**

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**



**(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన 1300 మంది అమరుల త్యాగాలను మరిచిపోయి,వారి ఆశయాలను నెరవేర్చకుండా ఎనిమిదేళ్ళ పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసి ఇపుడు సొంత విమానాన్ని వంద కోట్లు పెట్టి కొంటున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.పిల్లల చదువుకు పెట్టాల్సిన డబ్బుతో విమానం కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంతో ఒకే ఒక్క కుటుంబానికే న్యాయం జరిగిందన్న ఆయన, బహుజన రాజ్యాధికార యాత్ర రెండవ విడతలో భాగంగా 127వ రోజు మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం మండలంలో పర్యటించారు. తెలంగాణ ఆస్తిని కొందరే దోచుకున్నారన్నారు.టిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ లాంటి పార్టీలు మన బహుజనులకు న్యాయం చేయవన్నారు.చర్లగూడెం ప్రాజెక్టులో కాంట్రాక్టు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎందుకు ఇచ్చారు?, పేదలకు బిసిలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఓట్ల సమయంలో కేవలం 3వేలు పంచి మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మునుగోడు నియోజకవర్గంలో కోటి విలువ చేసే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నిర్మించి,ఇప్పటివరకు అందులో అడుగు పెట్టకపోవడంతో అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని,ప్రజాధనాన్ని అనవసర కట్టడాలతో వృధా చేస్తున్నారని ఆరోపించారు.దమ్ముంటే బిజెపి,టిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు వన భోజనాలు ఆత్మీయ సమ్మేళనాలు వారి ఇళ్లకు పిలిచి నిర్వహించాలన్నారు. నియోజకవర్గ ప్రజలను అడగకుండా రాజగోపాల్ రెడ్డి ఎందుకు రాజీనామా చేశాడని ప్రశ్నించారు.కెసిఆర్ తమ ఫాంహౌస్ వెళ్ళడానికి ఎనభై ఫీట్ల రోడ్డు వేసుకొని,మునుగోడు నియోజకవర్గ గ్రామాలకు ఎందుకు రోడ్లు వేయలేదని నిలదీశారు.ఒకప్పుడు కెసిఆర్ కె యాభై ఎకరాల భూమి ఉంటే ఇపుడు మూడువందల ఎకరాలకు పెరిగితే, మునుగోడు ప్రజలవి ప్రాజెక్టుల పేరుతో గుంజుకున్నారని,కనీసం వారికి పరిహారం కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. గ్రామాల్లో బిఎస్పి జెండాగద్దెలు నిర్మిస్తుంటే ఆధిపత్య పార్టీలు బెదిరిస్తున్నారని, బిఎస్పికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకనే ఇలా చేస్తున్నారని,అయినా ఎవరికి భయపడేది లేదని హెచ్చరించారు. ఎన్ని వన భోజనాలు పెట్టినా, ఎన్ని సమ్మేళనాలు పెట్టినా,అంబేద్కర్ పేరు చెప్పినా,గిరిజన భవనం కట్టినా ప్రజలు ఏనుగు గుర్తు వైపు వస్తున్నారని,అది తట్టుకోలేక నా పై అబద్దాలు ప్రచారాలు చేస్తున్నారన్నారు.ఎన్ని కుట్రలు చేసినా ఈ సారి ఏనుగు గుర్తును గెలిపించుకొని u బహుజన రాజ్యం సాధిస్తామని స్పష్టం చేశారు. అంతంపేట, నామపురం, కొట్టాల, ఇందుర్తి,శివన్నగూడెం గ్రామాల్లో యాత్ర కొనసాగింది.పలు గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరణ చేసి,యువకులను మహిళలని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు,కర్నాటి శ్రీనివాస్ చారి,ఏర్పుల అర్జున్,మహిళా కన్వీనర్ కత్తుల పద్మయాదవ్,ఎలిజబెత్,పల్లేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## తాయిలాలు కాదు.. రాజ్యాధికారంలో వాటా

**మునుగోడులో బీసీలను మభ్య పెట్టే పెడుతున్న ప్రధాన పార్టీలు**

**బీసీ అభ్యర్థికే అవకాశం అంటున్న బీఎస్పీ**

**బీసీ అభ్యర్థిని బరిలోకి దించే ప్రధాన పార్టీలకే మద్దతునిద్దాం**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**



వార్త మిర్రర్ ప్రతినిధి : తాయిలాలిచ్చి మునుగోడు ఉప ఎన్నికలో బీసీ ఓట్లు కొల్లగొట్టాలని ప్రధాన పార్టీలు చూస్తున్నాయని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ అన్నారు. తమకు కావలసింది తాయిలాలు కాదని, రాజ్యాధికారంలో వాటా అని స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో బీసీ అభ్యర్థిని బరిలోకి దించే తమ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అధికార టీఆర్ఎస్, బిజెపిలు బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పించే సూచనలు లేవన్న సంకేతాలనిస్తున్నాయని గుర్తు చేశారు. ఇక ఏకంగా, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆధిపత్య సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ప్రకటించడం పట్ల బీసీలు అంటే వారికి ఎంత చిన్నచూపు ఉందో ఇట్టే అర్థమవుతుందని విమర్శించారు. ప్రధాన పార్టీలలో ఒక బీఎస్పీ మినహా, ఎవరు కూడా ముందుకు వచ్చి బీసీ అభ్యర్థిని బరిలోకి దించుతామని ప్రకటించలేదన్న బద్దుల శ్రీధర్ యాదవ్, బీసీ అభ్యర్థిని బి ఎస్ పి పోటీకి పెడితే, మునుగోడు నియోజకవర్గ పరిధిలోని బీసీ ఓటర్లంతా, ఆ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. మునుగోడు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు 12 సార్లు ఎన్నికలు జరిగితే, ఇప్పటివరకు ఒక్కసారి కూడా బీసీ నాయకుడు గెలిచి చట్టసభలలో అడుగుపెట్టిన దాఖలాలు లేవన్నారు. అందుకే ఈసారి ఉప ఎన్నికల రూపంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ అభ్యర్థిని బరిలోకి దించే పార్టీలకే బీసీ ఓటర్లంతా మద్దతునివ్వాలని ఆయన కోరారు.

## కొందరివాడు కాదు.. మన అందరివాడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**మాజీ ఎమ్మెల్సీ కర్నే...మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కొందరి వాడు కాదు మన అందరి వాడని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమనీ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్.మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు అన్నారు.మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణ మహనీయుల జీవితాన్ని వారి త్యాగాలను భావితరాలకు అందించేందుకు అని వారు తెలిపారు.నాడు దేశ స్వాతంత్రం కోసం నేడు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన మహనీయుడు బాపూజీ అని వారు కొనియాడారు. రాష్ట్రంలో సహకార సంఘాల ఏర్పాటుకు బాపూజీ ఆద్యుదయుడు అని వారు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాపూజీ సేవలు గుర్తించి ట్యాంకు బండి పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని వారు గుర్తు చేశారు.బాపూజీ జీవితాన్ని నేటి ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యువత ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు.బాపూజీ తో నారాయణపురం కున్న అనుబంధాన్ని పలువురు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్. సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి . మాజీ జెడ్పిటిసి బోల్ల శివ శంకర్,సూరపల్లి శివాజీ, జక్కడి జంగారెడ్డి.దోనూర్ వీరారెడ్డి.మాజీ సర్పంచులు కొనురెడ్డి నర్సింమ,ఏర్పుల అంజమ్మ, ఉప్పల లింగస్వామి.పద్మశాలి నాయకులు సూరపల్లి వెంకటేశం,వంగరి రఘు.సుర పల్లి జవహర్, తిరుమలేష్,రామకృష్ణ, సింగం కృష్ణ,విడెం సాయి కిషోర్,గుర్రం వెంకటేష్,గర్దస్ రాఘవేంద్ర, సురపల్లి జనార్దన్, ప్రశాంత్,దువ్వ నవీన్, సంగిశెట్టి నరేష్ పద్మశాలి యువకులు తదితరులు పాల్గొన్నారు


## ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

**ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారుల పనితీరు మరింత మెరుగుపడాలి**

**అధికారులు లేని జిల్లాల్లో డీఎంహెచ్‌వోలకు బాధ్యత**

**త్వరలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తాం**

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**



హైదరాబాద్ : ఆహార కల్తీపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచించారు. ఫుడ్ సేఫ్టీ విభాగం పనితీరు మెరుగుపడాలని, కల్తీకి పాల్పడేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐపీఎం, ఫుడ్ సేఫ్టీ విభాగం, ల్యాబ్స్ పనితీరు, సాధించిన పురోగతిపై శుక్రవారం హైదరాబాద్‌లోని వెంగళ్‌రావునగర్‌లో ఉన్న ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నదని, ఫుడ్ సేఫ్టీ విషయంలోనూ దేశానికి ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. అధికారులు లేని చోట ఫుడ్ సేఫ్టీ బాధ్యతలను డీఎంహెచ్‌వోలకు అప్పగించాలని ఆదేశించారు. వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఖాళీగా ఉన్న పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధిస్తున్న రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నెలలో రెండు శనివారాల్లో లైసెన్సింగ్ కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు.




## సీఎం యాదాద్రి పర్యటన తీవ్ర ఉద్రిక్తం

**ఎక్కడికక్కడే అరెస్టులు**

**విపక్ష నేతలు, ఆటో డ్రైవర్ల ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**

వార్త మిర్రర్ ప్రతినిధి - యాదాద్రి : ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉదయం నుంచి విపక్ష నేతల అరెస్టుల పర్వం కొనసాగింది. ఇందులో భాగంగా యాదగిరిగుట్ట లో ఆటో కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయగా, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి కాన్వాయ్ రాయగిరి నుంచి యాదాద్రి కి వెళ్తున్న క్రమంలో రాయగిరి గ్రామానికి చెందిన రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ ఆర్ ఆర్ ) బాధితులు అలైన్మెంట్ మార్చాలని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు..




## సంబండ వర్గాలకు అండ కాంగ్రెస్ జెండా

**కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అన్ని వర్గాలకు మేలు**

**టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి**

బడుగు బలహీన వర్గాల, దళిత, గిరిజన, మైనార్టీ సంబంధ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే మేలు జరిగిందని టీపీసీసీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ పరిధిలోని ఏకలవ్య నగర్ కాలనీలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు బుడ్డా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరుకల సంఘం పతాకాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్ర ప్రాంతంలోని ఎరుకల కులస్తులు ఎస్టీ జాబితాలో ఉండగా, తెలంగాణ ప్రాంతంలోని ఎరుకల కులస్తులు సంచార జాతులుగా గుర్తించబడి బీసీ జాబితాలో ఉన్నారన్నారు. అయితే ఎరుకల కులస్తుల పోరాటానికి ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ స్పందించి తెలంగాణ ప్రాంతంలోని ఎరుకల కులస్తుల స్థితిగతులపై అధ్యయనం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1976 సెప్టెంబర్ 30వ తేదీన తెలంగాణ ప్రాంత ఎరుకల కులస్తులను కూడా ఎస్టీ జాబితాలో చేర్చుతూ, ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నిర్ణయాన్ని తీసుకున్నారని జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అప్పటివరకు బీసీ జాబితాలో కొనసాగుతూ అభివృద్ధికి దూరమైన ఎరుకల కులస్తులు, ఎస్టీ జాబితాలో చేరడం ద్వారా రాజ్యాంగ ఫలాలను విరివిగా అనుభవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ పి వై ఎ స్ రాష్ట్ర అధ్యక్షుడు కోతాడి కుమార్. సెక్రెటరీ నల్లగొండ శ్రీను. బాన్నపురం రఘు శేకర్.సుల్తాన్ వెంకట్ సెద్దిని స్వామి.వెలుగు నాగార్జున.చిన్న నరసింహా ఎరిగి రమేష్ శ్రావణ పాల్గోన్నారు.


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199492224450

# సీఎం కేసీఆర్ యాదగిరిగుట్టకు వస్తే జననిరాజనాలు లేవు, గృహ నిర్బంధాలే ఉన్నాయి

## టిపిసిసి నెంబర్ బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్టకు కేసీఆర్ రానున్న సందర్భంగా యాదాద్రి అభివృద్ధి పెరు మీద నష్ట పోయినవారిని గృహ నిర్బంధం చేయడం మీ అభివృద్ధి కి నిదర్శనమని అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి పెరు తో యాదాద్రి కి వస్తున్న కేసీఆర్ ప్రజలు మీకు హారతి పట్టి స్వాగతం పలికే ప్రజలను పోలీసులతో గృహ నిర్బంధం చేయడంలోనే మీ అభివృద్ధి కనపడుతుందని అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి లో నష్టపోయిన కుటుంబాలను ఈరోజు పోలీసుల తో గృహ నిర్బంధం చేయడం సరికాదని అన్నారు. భూములు, ఇల్లు,షాపులు కోల్పోయిన వారు,గత 30సంవత్సలుగా స్వామి వారి సేవలలో ఉన్న300 ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. మీరు వస్తున్నారని మీరు మా మోర అలకిస్తారని చూస్తున్న వారిని అరెస్టులు చేసి గృహ నిర్బంధం చేయడం సరికాదని మండిపడ్డారు. యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగితే మా బతుకులు మారుతున్నాయనుకున్నాము కానీ ఇలా రోడ్డున పడతాయని అనుకోలేదని అన్నారు. ఇప్పటికైనా యాదాద్రి లో నష్టపోయిన అన్ని కుటుంబాలను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నమని అన్నారు.

# మృతుల కుటుంబాలకి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : కడ్తాల్ మండలంలో బడుగు బలహీన వర్గాల వారికి, ఆర్థిక స్తోమత లేని కుటుంబాలను ఆదుకోవడానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తానున్నానని బరోసానిస్తోంది. వారి కుటుంబాల్లో ఎవరైనా మరణించారనే విషయం తెలిస్తే చాలు జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితులు బాగా లేవని తెలిస్తే చాలు తక్షణమే ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. ఇప్పటికే మండలంలో వందలాది కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. మండల పరిధిలో గురువారం సాయంత్రం ఇద్దరు మరణించారు. ముద్విన్ గ్రామానికి చెందిన చాకలి బాలయ్య, సాలార్ పూర్ గ్రామానికి చెందిన ఛత్రియ మరణించడం జరిగింది. ఈరోజు విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ముందుగా సాలార్ పూర్ చేరుకొని ఛత్రియ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఛత్రియ కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, ఎంపిటిసి ప్రియా రమేష్ 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం నేరుగా ముదివెన్ చేరుకున్న జెడ్పిటిసి స్థానిక నాయకులతో కలిసి చాకలి బాలయ్య ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాలయ్య పిల్లలకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య ఎంపీటీసీ ప్రియ రమేష్, ఉపసర్పంచ్ వినోద్, డైరెక్టర్ జంగయ్య, నరసింహ, పర్వతాలు, మల్లేష్, వెంకటయ్య, వార్డు సభ్యులు చందు శేఖర్, నాయకులు రాములు పాండు జైపాల్ శ్రీను జంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : మాడ్గుల్ మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథ్,తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, తోటపల్లి సర్పంచ్ రాజేష్ రెడ్డి ఆమనగల్లు తెరాస మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సతీష్, జంతుక కిరణ్, సుమన్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడసామాగ్రిని అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలోని అమనగల్ క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారుల కోరిక మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం ఫౌండేషన్ సభ్యుల ద్వారా క్రీడాకారులకు క్రీడ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి మాకు క్రీడ సామాగ్రిని అందించిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్, కానుగుల శేఖర్, భాస్కర్, క్రీడాకారులు నర్సింహ, నరేష్, గణేష్, సైదులు, శ్రీకాంత్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమ నెలకొల్పడానికి చేసే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలి

## మానవ హక్కుల వేదిక




మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వాడపల్లి కృష్ణా నది ఒడ్డున నిర్మించే సోడియం శాకరిన్ పరిశ్రమ నెలకొల్పడానికి అక్టోబర్ 10న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని జిల్లా అధికారులను మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు హరిందర్ కోరారు. శుక్ర ,శనివారాలు రెండు రోజులుగా వాడపల్లి, ఇర్కిగూడెం గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి సోడియం శాకారిను పరిశ్రమ నెలకొల్పితే వచ్చే ప్రమాదాన్ని ప్రజలకు వివరిస్తూ ఈ పరిశ్రమల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు చెప్తూ సంతకాల సేకరణ ను మానవ హక్కుల వేదిక జన విజ్ఞాన సమితి నాయకులు సంతకాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక అధ్యక్షులు మాట్లాడుతూ దమరచర్ల ఏర్పాటుచేసిన దక్కన్ క్రోమే ట్ పరిశ్రమ వల్ల కలిగిన విధ్వంసం మరువక ముందే కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పరిశ్రమ స్థాపిస్తే ఇరు రాష్ట్రాల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలు అవుతారని అన్నారు. దక్కన్ క్రోమైట్ కర్మాగారాన్ని మూసివేసిన వాటి ఘన పదార్థాలు గుట్టలుగా పేర్కొని పోయి గాలిలో దుమ్మ రేణువులు కలుస్తూ చిన్న వాగు ద్వారా కృష్ణ నదిలో కలిసిపోయి విషం కలిపిన నీళ్లు గా మారుతున్న పట్టించుకోని జాతీయ కాలుష్య మండలి, మళ్లీ అదే ప్రాంతంలోనే మరొక భారీ విషం చిమ్మే పరిశ్రమలు స్థాపించడం హేయమైన చర్య అని కృష్ణా పరివాహక ప్రాంతం అవతల ఉన్న ఆంధ్ర ప్రజల అభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకోకపోవటం కేవలం వాడపల్లి ప్రాంత ప్రజల అభిప్రాయాలతో పరిశ్రమను స్థాపిస్తే అడ్డుకుని తీరాలని అందుకు రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిప్రాయ సేకరణ ను రద్దు చేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘాల వారు మధు ,ఆకాష్, ఉదయశ్రీ, హారిక, కిరణ్మయి ,కొండల్రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబాని పరామర్శించి,10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : కల్వకుర్తి మండలం బెక్కర గ్రామం ఉప సర్పంచ్ గోరటి పార్వతమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి గారు, వారి కుటుంబానికి పరామర్శించి,10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పాండురంగ రెడ్డి, తోటపల్లి సర్పంచ్ రాజేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గుమ్మకొండ రాజు, ఆమన గల్లు మార్కెట్ కమిటీ సురమల్ల సుభాష్,పరుశురాములు, జంతుక కిరణ్, వడ్డెమోని శివకుమార్, సతీష్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన చీమల అర్జున్ వైయస్సార్‌టి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : కడ్తాల్ మండల్ ముద్విన్ గ్రామంలో చాకలి బాలయ్య చని పోయిన విషయం తెలుసుకున్న చీమల అర్జున్ రెడ్డి అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు ఏక్వాయిపల్లి గ్రామంలో చెంచుగూడెంలో చామంతి అనే మహిళ అనారోగ్యం కారణంతో చనిపోవడంతో తెలుసుకున్న అక్కడికి వెళ్లి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు

## నిజాయితీ చాటుకున్న కోరుట్ల 108 సిబ్బంది



వార్త మీర్రర్ కోరుట్ల, సెప్టెంబర్ 30 : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గురువారం మిడ్ నైట్ ద్విచక్ర వాహనంపై తుమ్మనపల్లి నరేష్ 32 సంవత్సరాలు అను వ్యక్తి కోరుట్ల నుండి రాయికల్ వెళ్తుండగా మద్యం మత్తులో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలు అయినాయి అక్కడ ఉన్న స్థానికులు 108 కి సమాచారం అందించగా కోరుట్ల 108 సిబ్బంది హటాహుటీన సంఘటన స్థలాన్ని చేరుకొని అతన్ని అంబులెన్స్ లో తీసుకొని కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది అనంతరం అతని దగ్గర ఉన్నటువంటి బంగారు అభరణాలు మరియు 28,000 రూపాయలు వాళ్ళ కుటుంబ సభ్యుడు అయినటువంటి దాసరి సతీష్ కుమార్ కు అందించడం జరిగింది. నిజాయితీ చాటుకున్నందుకు 108 సిబ్బందికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. అలాగే కోరుట్ల108 సిబ్బంది అయినటువంటి ఈఎంటి వినోద్, పైలట్ మల్లారెడ్డి లకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం. మరియు జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ సంపత్, ప్రణీత్ రెడ్డి లు అభినందించారు.



## 6వ వార్షికోత్సవం సందర్భంగా బ్యాట్మెంటన్ క్రీడలు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో జి జె సి ఆరవ వార్షికోత్సవం, దసరా సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడలను రెండు రోజులుగా నిర్వహించుకున్నారు. శనివారం ఈ పోటీలలో గెలిచిన క్రీడా జట్లకు ఎంఈవో బాలాజీ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. కొద్ది మందితో ప్రారంభించిన ఈ క్లబ్ నేడు ఎక్కువ మంది సభ్యులతో రోజు బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొంటున్నారని తమ క్లబ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు, వివిధ శాఖల ఉద్యోగులు, యువకులు ప్రతిరోజు బ్యాడ్మింటన్ ఆట లో పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలలో 20 జట్లు పాల్గొనగా మూర్తి జట్టు, రాము జట్లు ప్రథమ ద్వితీయ బహుమతులను పొందారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులను కోళ్ల శ్రీనివాసులు, కౌన్సిలర్ రవి నాయక్ ట్రాఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకన్న, జగన్ ,సక్రు, రత్న కుమార్, రామ్మూర్తి ,జాన్ రెడ్డి, మధు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో అక్రమ అరెస్టులను పిరికి చర్యగా భావిస్తున్నాం

### బిజెపి కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా బిజెపి కార్యకర్తలను అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ యాదగిరిగుట్టలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు దేశవ్యాప్తంగా యాదాద్రి దర్శనానికి వచ్చిన భక్తులకు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని కేసీఆర్ మాత్రం చుట్టపు చూపుగా వస్తు ఎన్నో గొప్పలు చెప్పుకొని వెళ్తున్నారని అన్నారు భూములు కోల్పోయిన రైతులకు నష్టపదేహారం చెల్లించకుండా కేసీఆర్ ను అడ్డుకుంటారనే భయంతో ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు క్షణమే భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి కేటీఆర్‌ని కలిసిన ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రి కల్వకుంట్ల తారక రామ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి మాడ్గుల మండల కేంద్రంలో సహాయ నిధి చెక్కులను మాడ్గుల గ్రామ లబ్ధిదారులకు అందించారు. హరీష్ 9,500 పోచమ్మ 14,500 వెంకటయ్య 27,000 మరియు జే. జంగయ్య 60,000 తదుపరి మాడ్గుల మరియు ఆమనగల్ మండల కేంద్రాల్లో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తో పాటుగా ఎంపీ రాములు, బాలాజీ సింగ్ , మాడ్గుల మరియు ఆమనగల్ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## జయపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పిటిసి. సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రం లో కీర్తిశేషులు గౌరవ నీయులు ఉత్తమ పార్లమెంటరియన్ సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న అమనగల్ జెడ్పిటిసి నేనావత్అనురాధ పత్య నాయక్ సర్పంచ్ గోదాదేవి సత్యం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ ఉప్పుల రాములు యాదవ్ తల్లోజు రామకృష్ణ వెంకట్ రెడ్డి దేరంగుల రాజు సురేష్. శ్రీను తదితరులు పాల్గొన్నారు



## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త న్యూస్ సెప్టెంబర్ 30 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్టు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి గారు, మల్లయ్య , రాందాస్ శ్రీశైలం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్ జగన్ గోపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పై చేసిన విమర్శలను ఖండిస్తూ

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : తెలకపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ కన్వీనర్ రెడ్డపాకుల శివశంకర్ ప్రెస్ మీట్లో మాట్లాడుతూ గాదరి కిషోర్ ఒక చెంచా నాయకుడాని,దళితులకు ఏం న్యాయం చేశాడాని,ఈరోజు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని విమర్శిస్తున్నారన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు మూడెకరాలభూమి,దళిత ముఖ్యమంత్రి అన్న వాగ్దానాలను తుంగలో తొక్కినప్పుడు విమర్శించని గాదర కిశోర్,ఈరోజు అభివృద్ధి చేయడానికి వచ్చిననాయకుడిని విమర్శిం చడమేంటని అన్నారు ఈ కార్యక్రమంలో తెల్కపల్లి బిఎస్పీ నాయకులు బాల్ రాజ్, శంకర్, బాలరాజు,రాజేష్,సంపత్,సురేష్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ఘనమైనవి: చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ : రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరిపారు. వేడుకలను కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ ఉత్సవాలకు విశేష ఆదరణ ఉందని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ఘనమైన ఆయన అన్నారు విద్యార్థులందరూ బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు కోలాటం దాండియా నృత్యాలు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తో పాటు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు



## టీకేఆర్ కాలేజీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా హైదరాబాదులోని టీకేఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మేయర్లు జెడ్పిటిసిలు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి దశరథ్ నాయక్ కవితను, సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ స్థలం కేటాయించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: గోల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట కోసం గౌడ సంఘం అధ్యక్షుడు పాలకుర్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి కి గౌడ కులస్తులతో కలిసి విగ్రహస్థాపనకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపురం శ్రీరాములు, మొగుదాల సత్తయ్యగౌడ్,నీల్ల గాలయ్య గౌడ్,పాలకుర్ల సతీష్,బత్తిని మల్లేష్ గౌడ్,దూసరి వెంకటేష్ గౌడ్,విరమల్ల వెంకటేష్,నీళ్ల రాజుగౌడ్,పట్నం బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయాలు భవిష్యత్తు పోరాటానికి మార్గదర్శకాలు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో శనివారము సిపిఎం నాయకులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ అమరజీవి గొర్ల ఇంద్రారెడ్డి గారి ప్రధమ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి. రంగారెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ గొర్ల ఇంద్రరెడ్డి ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ గట్టికోప్పుల రామిరెడ్డి గారి పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ సిపిఎం పార్టీ బలోపేతానికి నిర్మాణానికి పాటుపడ్డారని వారు పేర్కొన్నారు. తడకమళ్ళ ప్రాంతంలో రైతంగానికి సామాన్య ప్రజానీకానికి ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారం కోసం పాటుపడే వారిని వారి సేవలను. కొనియాడారు. ప్రతి మానవునికి పుట్టుక మరణం సహజమని కానీ పుట్టుక మరణ మధ్యలో వారు ఎవరికోసమైతే జీవించారో అది వారి యొక్క ఉన్నతాన్ని వారి త్యాగాన్ని వారు మరణించిన తర్వాత కూడా ప్రజలలో నిలిచి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారితో పాటే మరణించినటువంటి వారి కుమారుడు భరత్ కూడా వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిరవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రాగిరెడ్డి మంగారెడ్డి సిపిఎం రైతు సంఘం మండల అధ్యక్షుడు గోవిందరెడ్డికార్యదర్శి, కోట్ల శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ సైదమ్మ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శీను, సిపిఎం నాయకులు సిపిఎం నాయకులు పుల్లయ్య, లక్ష్మయ్య, అరబోయిన వీరమ్మ, శీను,మరియు వారి కుటుంబ సభ్యులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు సిపిఎం గ్రామ నాయకులు పాల్గొన్నారు



# బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో కనకదుర్గ అమ్మవారు




చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ లోని కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎరుపు రంగు వస్త్రంతో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, సభ్యులు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

### అలరించిన నృత్య ప్రదర్శన

అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. చిన్నారులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలిచ్చిన చిన్నారులు. రిషిత, నందిత, సహస్ర లక్ష్మి, శ్రీ రీత్యా రెడ్డి, అక్షర, లక్ష్మీ, సౌజిత లకు ఉత్సవ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, కమిటి సభ్యులు బహుమతులను అందించారు. మున్సిపల్ కౌన్సిలర్ పందిరి గీత తన సొంత ఖర్చులతో చిన్నారులకు ప్రోత్సాహకంగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే అమరులకు నిజమైన నివాళి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కామ్రేడ్ గడ్డం అంజిరెడ్డి 16వ వర్ధంతిని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ చిట్యాల మండల పార్టీ కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేసిన నాయకుడు కామ్రేడ్ అంజి రెడ్డి అన్నారు భూపంచాయతీలను కూడా సునాయాసంగా పరిష్క రించేవారు పేద ప్రజల కోసం నిజాయితీగా పని చేయడమే అంజి రెడ్డి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజా సమస్యల పైన పోరాటం చేయా లన్నారు ముందుగా అంజి రెడ్డి స్తూపానికి సీనియర్ నాయకులు గడ్డం దశరథ రెడ్డి పూల మాల వేశారు కార్యక్రమంలో వారి కుమారులు సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం సత్తిరెడ్డి సిపిఎం మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నరసింహ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ సిపిఎం నాయకులు నాతి వెంకట్రామయ్య దేశ బోయిన నరసింహ మామిడి రాములు సుర్కం టి రామిరెడ్డి ఎల్లంల బసవయ్య పొలగోని సత్తయ్య గడ్డం నర్సిరెడ్డి గడ్డం చంద్రారెడ్డి గోలి సాయికిరణ్ నాతి యాదగిరి గడ్డం రామకృష్ణారెడ్డి అంతటి సురేష్ తదితరులు పాల్గొన్నారు



# వేదాద్రి వెంచర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సిఎల్ శ్రీనివాస్ యాదవ్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ అరుణాచల ఇన్‌ఫ్రా డెవలప్మెంట్ వారి వేదాద్రిలక్ష్మీ నరసింహ టౌన్ షిప్ నూతన వెంచర్ ప్రారంభోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇ అరుణాచల వెంచర్ అన్ని దిక్కున అభివృద్ధి ప్రాధికార సాధించిన ప్రాంతం కాబట్టి ఇ వెంచర్‌లో ప్లాంట్లు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సియల్. శ్రీనివాస్ యాదవ్ మేనేజింగ్ డైరెక్టర్ నెల్లూరి సత్యనారాయణ రాజు, జడ్పీ కో-ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, పిఎసిఎస్ చైర్మెన్ కేశవ రెడ్డి,వైస్ చైర్మన్ కూన రవి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి,ఎంపీటీసీ అంబాజీ,ఉప్ప సర్పంచ్ అజిజ్, ఏఎంసి వైస్ ఛైర్మన్ తోట గిరియాదవ్, గ్రామ కార్యదర్శి శరత్,వెల్దండ మండల టీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు. భూపతి రెడ్డి,సర్పంచ్ లు చంద్రయ్య,హైమవతి రామస్వామి,లలిత జ్యోతయ్య,రాములు వార్డు సభ్యులు ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరులో బతుకమ్మ చీరల పంపిణీలో గొంగుడి సునీతకు చేదు అనుభవం

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్న ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత బతుకమ్మ చీరల పంపిణీలో మహిళలు తిరగబడ్డారు ! బతుకమ్మ చీరలు పంపడం ఆపి కరోనా సమయంలో ఇస్తానన్న 1500 డబ్బులు ముందు ఇచ్చి తర్వాతనే చీరలు తీసుకుంటామని గొంగిడి సునీతను నిలదీశారు మహిళలు ఎమ్మెల్యే గొంగడి సునీత మాట్లాడుతూ కరోనా సమయంలో 1500 మీలో ఎవరికి రాలేదు అని అడగ్గా. ! అందరూ చేతులెత్తి మాకు రాలేదు అని అరిచారు కొందరైతే మాకు 500 రూపాయలు వచ్చాయని అవి మోడీ పంపించిన డబ్బులు అని చెప్పారు కంగు తిన్న ఎమ్మెల్యే గొంగిడి సునీత రానివారు మళ్లీ అర్జీ పెట్టుకోండి మీకు తప్పకుండా వచ్చే విధంగా చూస్తానని చెప్పడంతో మహిళలు బతుకమ్మ చీరలు తీసుకొని వెళ్లారు.



# జీడిపల్లి గ్రామంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : కల్వకుర్తి రూరల్ న్యూస్ టుడే: సెప్టెంబర్ 30, (న్యూస్ తెలంగాణ ప్రతినిధి), నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లోని జీడిపల్లి గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జీడిపల్లి గ్రామ పాత హనుమాన్ ఆలయం దగ్గర గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం జీడిపల్లి గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించే పాత హనుమాన్ విగ్రహం కలదు, ప్రతి పండుగకు ఆ హనుమాన్ టెంపుల్ దగ్గరికి వెళ్లి ప్రజలు పూజలు నిర్వహిస్తారు. ఇప్పటిలాగే పాత హనుమాన్ టెంపుల్ దగ్గరకు వెళ్లి చూడగా తవ్వకాలు బయటపడినట్లు గ్రామస్తులు మత్తుమన్న శీను ముదిరాజ్ తెలిపారు. పాత హనుమాన్ విగ్రహం దగ్గర అమావాస్య రోజు గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారని. హనుమాన్ విగ్రహాన్ని కింద పడకుండా పక్కకు పెట్టి సపోర్టుగా రాలు పెట్టారని, హనుమాన్ విగ్రహం ప్రతిష్టించిన భాగంలో కొంతమంది అందులో వారికి ఏమైనా దొరికాయా లేదా అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఒకటి రెండు సార్లు ఇలాగే పాత హనుమాన్ టెంపుల్ దగ్గర గుప్తనిధుల కోసం గుర్తుతెలియనీ వ్యక్తులు తవ్వకాలు జరిపారని, మరి ఈ అమావాస్య రోజు కూడా తవ్వకాలు జరిపారని చుట్టుపక్కల పొలాల రైతులు తెలిపారు. ఈ తవ్వకాలు జరపడం ఇప్పటికీ రెండు నుంచి మూడుసార్లు అవుతుంది కాబట్టి గ్రామంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కల్వకుర్తి మండల అధికారులు ఈ సంఘటనపై విచారణ జరిపి ఈ గుప్తనిధుల తవ్వకానికి గల సంబంధించిన వ్యక్తులను తొందర్లోనే పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని జీడిపల్లి గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. దేవాలయాల్లోనే ఇలా తవ్వకాలు జరుపుతుంటే అది అమావాస్య రోజు కావడంతో చుట్టుపక్క పొలాల రైతులు ఎంతో భయభ్రాంతులకు గురవుతున్నారని ముతుమన్న శీను ముదిరాజ్ తెలిపారు. ఈ సంఘటన గల కారకులను తొందర్లోనే పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని జీడిపల్లి గ్రామపంచాయతీ ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తమన్న శ్రీను ముదిరాజ్, రాఘవేందర్, జగదీశ్వర్, మహేష్, తదితర జీడిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఆరోగ్య వైద్య కేంద్రంలో బతుకమ్మ ఆట పాట

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిబ్బంది లతో కలిసి శుక్రవారం బతుకమ్మ ఆట పాటలతో ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలను వైద్య సిబ్బందిలతో అనదోస్తావలతో జరూపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి యశోద,మండల వైద్యాధికారి క్రాంతి,ఆసుపత్రి సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దోస్త్ ద్వారా ఇంతవరకు రిజిస్ట్రేషన్ చెసుకోలేనివారి కోసం ప్రత్యేక విడతలో రిజిస్ట్రేషన్ మరియు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాడానికి అవకాశం కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేంద్ర ప్రసాద్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుత్బుల్లాపూర్ లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పోందగోరు విద్యార్థులు దోస్త్ ద్వారా ఇంతవరకు రిజిస్ట్రేషన్ చెసుకోలేనివారి కోసం ప్రత్యేక విడతలో రిజిస్ట్రేషన్ మరియు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాడానికి 01-10-22 నుండి 07-10-22 వరకు దోస్త్ ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోని వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోనె అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎవరైతే ఇంతవరకు దోస్త్ లో రిజిస్ట్రేషన్ చెసుకోలేదో వారు ఈఅవకాశాన్నివినియోగించుకోవాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేంద్ర ప్రసాద్ తేలియజేసారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ అమ్మవారి సేవలో శంభీపూర్ కృష్ణ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మల్లంపేట్ లో జరిగిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో శంభీపూర్ కృష్ణ ఈరోజు పాల్గొన్నారు దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, తెరాస నాయకులు హన్మంతరావు, రాఘవేంద్ర గౌడ్, ప్రకాష్, కుమార్, ప్రశాంత్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన ప్రజాసేవకుడు శ్రీనివాస్ గౌడ్ పిఎసిఎస్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు ప్రజల మంచి కోరే నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నూతనంగా ఎన్నికైన పిఎసిఎస్ చైర్మన్ మనసున్న మహారాజు ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న లీడర్ ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న గుడి లేని దేవుడు కాంగ్రెస్ పార్టీ పి ఎ సి ఎస్ చైర్మన్ అయిల శ్రీనివాస్ గౌడ్ . మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి వచ్చిన రేవంత్ రెడ్డిని పుష్పగుచం ఇచ్చి కలుసుకోవడం జరిగింది



## టీఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు బీమా భరోసా

### మృతిని కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేసిన: ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ రాష్ట్రంలో టీఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత పండుగ ఎల్లస్వామి, కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. ఎల్లస్వామి టీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా మంజూరైన రూ.2 లక్షల చెక్కును, హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి నేనున్నానంటూ సీఎం కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు.అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్నీ రాష్ట్రంలో ప్రజల ముందుకు తీసుకెళ్లిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు. కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మండలంలో బూకబ్జాలు ఆపాలి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేశ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న వాటిని అరికట్టడంలో రెవెన్యూ అధికారులు విపలమవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేశ్ విమర్శించారు. శుక్రవారం ప్రభుత్వ భూములు పరిరక్షించాలని,పేదలకు డబల్ బెడ్రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి కి వినతిపత్రం అందచెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అనేకం ఉన్నవ్8అట్టి భూముల్లో ప్రభుత్వం డబల్ బెడ్రూం నిర్మించి ఇస్తే పెదప్రజల సమస్య తీరుతుందని అన్నారు.ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ భూములను కబ్జాదారులు కబ్జాచేసి వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.తక్షణమే గాజులరామరం లోని సర్వే నెంబర్ లో 329,307,342 ప్రభుత్వ భూములను రక్షించాలని డిమాండ్ చేసారు. సీపీఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిలు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేశ్ ప్రసంగిస్తూ గాజులరామరం సర్వే నెంబర్ 342,329,307 లో జరుగుతున్న బుకబ్జాల పై అధికారులు కబ్జాదారుల వైపా లేక పేద ప్రజల వైపా చెప్పాలని ప్రశ్నించారు ఇలాగే కబ్జాలు కొనసాగిస్తే మాత్రం సీపీఐ రాష్ట్ర



నాయకత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహ,వెంకట చారీ,సహదేవ్, మండల నాయకులు సాయిలు, చంద్రయ్య,ఇమామ్, ఏఐవైఫ్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, శ్రవణ్, ఉపేందర్ లు పాల్గొన్నారు.

# నా యొక్క యావదాస్తి అమ్ముకోనైనా సరే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడిస్తా

### చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి.. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తే అక్రమ కేసులు పెట్టారని టిఆర్ఎస్ నాయకులపై ఫైర్



చౌటుప్పల్, వార్త మిర్రర్ : మండలంలో ఏ గ్రామం ఇన్చార్జిగా ఇచ్చిన టిఆర్ఎస్ కు డిపాజిట్ దక్కనీయకుండా చేస్తానని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భాజపా చౌటుప్పల మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మొట్టమొదటిసారి పాల్గొన్న ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మండలంలో ఎంతగానో కృషి చేసిన నన్ను టిఆర్ఎస్ నాయకులు నన్ను, నా కుటుంబాన్ని, చాలా ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఫాంతో గెలిచి ఎంపీపీ అయితే చౌటుప్పల్ మండల అభివృద్ధి కోసం నన్ను టిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారని అన్నారు. చౌటుప్పల్ మండల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలనుకునే నేను అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం కృషి చేస్తే. నాకన్నా ఎక్కువ పేరు తాడూరి వెంకట్ రెడ్డికి వస్తుందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాపై కక్ష సాధించారని అన్నారు. మునుగోడు ప్రజల కోసం మునుగోడు ఆత్మగౌరవం కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే వచ్చిన బై ఎలక్షన్ లో. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి టికెట్ ఇవ్వద్దని చౌటుప్పల్ మండలంలోని ఆందోళన మైసమ్మ దేవస్థానంలో మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు. ఎట్టకేలకు బిజెపి పార్టీలో తాడూరి వెంకట్ రెడ్డి చేరబోతున్నారని సమాచారం అందడంతో. అర్ధరాత్రి మా ఇంటికి వద్దకు పోలీసులను పిలిపించి 5 అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. ఎలాంటి కేసులకు భయపడనని నన్ను ఎంత దెబ్బతీయాలనుకుంటే రాజకీయంగా అంత పైకి వస్తానని నా యావదాస్తి అమ్ముకొనైనా కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడిస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తానని సవాల్ విసిరారు. 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి నా సొంత గ్రామమైన తూప్రాన్ పేటలోమెజారిటీ అందించానన్నారు. ఈ మునుగోడు బై ఎలక్షన్ లో కూడా మండలంలో బిజెపి పార్టీ మెజారిటీ ఇవ్వడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో తెలంగాణ సెంటిమెంట్ తో టిఆర్ఎస్ పార్టీ గెలిచి కేసీఆర్ రాష్ట్రంలో కుటుంబ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కెసిఆర్ ని నమ్మే పరిస్థితులలో లేరని. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలే కమలం గుర్తుకు ఓటు వేసి బుద్ధి చెబుతారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# నిరుపేద జీవితాలలకు భరోసానిస్తున్న ఆసరా పెన్షన్

### లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ : దామెర మండలం ఊరుగొండ గ్రామంలో లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇస్తామని స్పష్టం చేశారు. వృద్ధాప్య పెన్షన్ వయస్సును 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను గమనించి గ్రామలలో ప్రజలలో అవగాహన కలిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బిజెపి చేస్తున్న తప్పుడు ప్రచారాలకు గ్రామాలలో మహిళలు, వృద్దులు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపి నాయకులకు వారి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏ పథకాలు అమలవుతున్నాయో చెప్పే విధంగా ప్రశ్నించాలి. కేంద్రంలో ఎన్నికల ముందు బిజెపి పార్టీ చేసిన హామీలు నెరవేర్చకుండా... అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలపై కుట్రలతో చేస్తున్న తప్పుడు



ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత



### ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి దేవరకొండ ఎమ్మెల్యేరమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని కన్యకపరమేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి అని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,ఉప సర్పంచ్ గంధం సురేష్,అబ్బానబోయిన శ్రీను,తదితరులు పాల్గొన్నారు..



## మొల్ల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### సర్పంచ్ కు వినతిపత్రం ఇచ్చిన కుమ్మరి సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. మొల్ల రామాయణం రచించిన కవయిత్రి మొల్ల కుమ్మర సామాజిక వర్గానికి చెందిన ఆమె అయినందున ఆమెను గౌరవించుకునే కార్యక్రమంలో భాగంగా ఆమెవిగ్రహన్ని ఏర్పాటు చేయాలనుకున్నామని సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య అన్నారు.స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా అంతరించిపోతున్న కుమ్మర వృత్తి పరిరక్షణకై కుండల తయారీకి తయారుచేసిన కుండలను కాల్చుకునేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు చిలువేరు సంజీవ, తెలంగాణ బిక్షం, సిలువేరు వీరేశం, చిలువేరు అంజయ్య, చిలువేరు కృష్ణ, చిలువేరు ముత్యాలు, చిలువేరు బుగ్గ రాములు, చిలువేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పండుగ వేల పున్నమి వెన్నెలను తలపిస్తున్నగ్రామాలు



రేగొండ: వార్త మిర్రర్ : తెలంగాణ పూల పండుగ, తెలంగాణ ఆడపడుచులు గౌరీదేవి స్వరూపంగా పూజించే సద్దుల బతుకమ్మ సమీపిస్తున్న వేళ పల్లెలు పున్నమి వెన్నెల ను తలపిస్తున్నాయి. మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలో వీధిదీపాల ఏర్పాట్ల కార్యక్రమాన్ని చేపట్టారు. అకాల వర్షాలకు గ్రామంలోని పలుచోట్ల రోడ్లు గుంతలుగా ఏర్పడటంతో అందులో మట్టి వేసి రోడ్లను చనువుగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి దంపతుల సహకారంతో గ్రామంలోని ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను సమకూర్చామన్నారు. మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ ,కారోబార్ రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది నరసయ్య, శంకర్ లు పాల్గొన్నారు.



## వివేకానంద నగర్ డివిజన్, వెంకటేశ్వర నగర్ లో అమ్మవారిని దర్శించుకున్న టిటీడీపీ కూకట్‌పల్లి ఇంచార్జి , టీ.ఎన్.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శివ కుమార్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కూకట్పల్లి : వివేకానంద నగర్ డివిజన్, వెంకటేశ్వర నగర్ లో రాజు నిర్వహించిన అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేసిన టిటీడీపీ కూకట్‌పల్లి ఇంచార్జి , టీ.ఎన్.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శివ కుమార్ అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సీనియర్ నాయకులు సాయిరాం, సందీప్, ఉత్తమ్, దేవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మలో పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నేత గుత్తి బాలస్వామి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 30: ఆమనగల్ వెంకట నరసింహ గార్డెన్లోని ఆమనగల్ వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించిన అమంగల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్ ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ కౌన్సిలర్లు సోనా జయరాం నాయక్ రాధమ్మ వెంకటయ్య పసుపుల జంగయ్య గుర్రం గుట్ట గుత్తి శేఖర్ గన్నోజు సత్యం.తదితరులు పాల్గొన్నారు



## మర్రి అరుంధతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంని ప్రారంభించిన తెరాస సీనియర్ నాయకులు లీడర్ గౌరీష్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 131 డివిజన్ కుత్బుల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ గవర్నమెంట్ స్కూల్ లో మర్రి అరుంధతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ని ప్రారంభించిన తెరాస సీనియర్ నాయకుడు లీడర్ గౌరీష్ అనంతరం మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డివిజన్ పరిధిలోని ప్రజలు సదునియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మర్రి అరుంధతి హాస్పిటల్ సిబ్బంది స్థానిక నాయకులు రమణరెడ్డి, శివారెడ్డి సంపత్, అజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం: పర్నే శ్రీనివాస్ రెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: 8 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని రాష్ట్ర అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యపడుతుందని అంకిరెడ్డిగూడెం గ్రామ వార్డు సభ్యులు పర్నే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో భాజపా బూత్ స్థాయి సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కెసిఆర్ రాష్ట్ర ప్రజలను ఏనాడో మరిచిపోయారని కేవలం కుటుంబానికే పరిమితమై కుటుంబ అభివృద్ధి నే చూస్తున్నారని మండిపడ్డారు. మునుగోడులో డబ్బు రాజకీయాలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కెసిఆర్ ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా ఎంతమంది మంత్రులను మునుగోడులో దింపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం ఆపలేరున్నారు. మునుగోడు లో భాజపా విజయానికి బూతు స్థాయిలో ప్రతి భాజపా కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## బతుకమ్మ సంబరాలు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో పోషక మాంస సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది దసరా పురస్కరించుకుని ఆరెగూడెం గ్రామంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మునుగోడు సిడిపిఓ కవిత ఏసి డిపిఓ వెంకటమ్మ సూపర్వైజర్ హంసమ్మ అంగన్వాడి టీచర్స్ పిల్ల తల్లులు పాల్గొన్నారు

# మా భూములు మాకు ఇప్పించండంటు తంగడపల్లి రైతుల ఆవేదన

## పట్టా ఉన్న మా రైతుల భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలంటూ ప్రభుత్వ అధికారులకు విన్నపం



చౌటుప్పల్, వార్త మిర్రర్ : నిరుపేదలైన మాకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో కొంతమంది దళారులు కబ్జా చేయాలని చూస్తున్నారని తంగడపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే : తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 633 లో ఉన్న సీలింగ్ పట్టాను రైతులు సిలివేరు యాదయ్య తండ్రి సాయిలు కు 1ఎకరం, సిలువేరు అడవయ్య తండ్రి లింగయ్యకు 1 ఎకరం, బొడ్డు పొట్టయ్య తండ్రి రాములు కు 1 ఎకరం, ఆకిటి చంద్రయ్య తండ్రి ఎల్లయ్యకు 2 ఎకరాలు, కేతరాజు బుచ్చయ్య తండ్రి వెంకయ్యకు 1 ఎకరం, బొమ్మ కంటి మల్లయ్య తండ్రి వీరయ్య కు1 ఎకరం, సొప్పరి శంకరయ్య తండ్రి పాపయ్యకు 1 ఎకరం, అంతటి స్వామి తండ్రి రాజయ్యకు 2 ఎకరాలు, ఇప్ప మల్లయ్య తండ్రి నరసయ్య కు 2 ఎకరాల, భూమిని. సదరు పదిమంది రైతులకు 1975 వ సంవత్సరం ప్రభుత్వం పట్టా చేయగా. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న తంగడపల్లి గ్రామం దినదిన అభివృద్ధి చెందుతున్న సందర్భంగా. తంగడపల్లి గ్రామానికి చెందిన కొంతమంది దళారులు కబ్జా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సమావేశంలో రైతులు మాట్లాడుతూ 1975 వ సంవత్సరంలో ప్రభుత్వం మా యందు దయతలిచి సర్వేనెంబర్ 633 సీలింగ్ పట్టా నుండి 16 ఎకరాల భూమిని మా 10 మందికి చేశారన్నారు. అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా కలెక్టర్ మాకు పట్టా పత్రాలు ఇచ్చారని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు కూడా ఇస్తున్నారని. అట్టి భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న మాపై తంగడపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై మా భూముల్లో కడీలు నాటుతూ కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని నమ్ముకుని సాగు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మాపై పలుమార్లు దళారులు దౌర్జన్యం చేస్తే పోలీసులు ఆశ్రయించడంతో ఆ దళారులపై కేసులు కూడా నమోదయ్యాయని అన్నారు. అయినను కూడా మాపై ఆ దళారులు దౌర్జన్యం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే మా యొక్క భూమిని సర్వే చేయించి ప్రభుత్వం ఇచ్చిన మా భూమిని మాకు ఇప్పించాలని అధికారులను ఈ సందర్భంగా వేడుకున్నారు. లేనియెడల ఆర్డీవో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇప్ప మల్లయ్య, దానయ్య, అడవయ్య, పొట్టయ్య, చంద్రయ్య, బుచ్చయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, శంకరయ్య, స్వామి, పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్



యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి యాదాద్రి ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం కోసం.. కేజీ 16 తులాల బంగారాన్ని విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని కేసీఆర్ మనుమడు హిమాన్షు అందించారు. పూజల అనంతరం కేసీఆర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన కేసీఆర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్ రావు, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, సుధీర్ రెడ్డి, జీవన్ రెడ్డి, వైటీడీఏ చైర్మన్ కిషన్ రావు, ఆలయ ఈవో గీతా రెడ్డి ఉన్నారు. అంతకు ముందు యాదాద్రి కొండకు దిగువన ఉన్న ప్రెసిడెన్షియల్ సూట్‌లో వైటీడీఏ అధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష జరిపారు. కొండ కింద కొనసాగుతున్న సత్యనారాయణ వ్రత మండపం, బస్ స్టేషన్, గండి చెరువు ఆధునీకరణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభతో కలిసి రోడ్డుమార్గంలో గుట్టకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా, సీఎం కేసీఆర్ యాదాద్రి పర్యటన దృష్ట్యా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. భద్రతా కారణాలతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. సీఎం కేసీఆర్ రోడ్డుమార్గంలో యాదగిరిగుట్టకు వెళుండటంతో ఎన్‌ఆర్‌జీఐ మెట్రోస్టేషన్, ఉప్పల్ ఎక్స్‌రోడ్, బోడుప్పల్, మెక్‌డొనాల్డ్స్, ఘట్‌కేసర్, బీబీనగర్, యాదాద్రి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

## ఉద్యమ సమయంలో తెరాసా ఎన్ని హామీలు ఇచ్చి నెరవేర్చిందో సమాధానం చెప్పాలి: జిట్టా బాలకృష్ణారెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్ : జిట్టా బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా పాలన ను గాలికి వదిలేసిందని ఉద్యమ అంకాక్షలు నెరవేరాలంటే కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యమై తుందని భాజపా రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో నిర్వహించిన భాజపా మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిట్టా బాలకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కెసిఆర్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిజెపిని నమ్మారు కాబట్టే దుబ్బాక, హుజురాబాద్ ,జిహెచ్ఎంసి లో బిజెపి పార్టీ ను గెలిపించారన్నారు. తన రాజీనామా ద్వారానైనా తెలంగాణలో మార్పు రావాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరి ఉప ఎన్నికలకు వచ్చిన తరుణంలో ప్రజాక్షేత్రంలోకి మేము వెళ్లి ఉద్యమ సమయంలో తెరాసా పార్టీ ఏ హామీలు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటు చేసిందో ఎన్ని అమలు చేసిందో వాటన్నిటిని ప్రజలకు కనువిప్పు చేస్తాం




అన్నారు. జిల్లా మంత్రి మునుగోడు నియోజక అభివృద్ధి కి జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ మంత్రుల ఆస్తులు ఎంత ఇప్పుడు ఎంత తెలంగాణ ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన వదిలిపెట్టేసి ఆస్తులు కూడగట్టుకోవడం తెలంగాణ మంత్రుల దినచర్య అని ఎద్దేవ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి తెలంగాణ ఉద్యమ కారులు అందరు బిజెపి పార్టీ తరఫున ప్రచారం చేస్తారని అసలు ధర్మ యుద్ధం ఇప్పుడు మొదలైందని మునుగోడు ఉప ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా కెసిఆర్ కు ఆర్థిక సాయం చేశారన్నారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమ్ముడుపోతే నిరసన తెలపనీ కాంగ్రెస్ పార్టీ. దమ్మున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి మళ్లీ ఉప ఎన్నికలకు వచ్చారని అన్నారు. నిరుద్యోగులు రాష్ట్రంలోని యువత భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిస్తే ఖచ్చితంగా వచ్చే సాధారణ ఎన్నికల్లో బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి గెలుపు తెరాస నాయకులకు తెలిసిపోయింది: వివేక్ వెంకటస్వామి



చౌటుప్పల్, వార్త మిర్రర్ : మునుగోడు బహిరంగ సభకు అమిత్ షా వచ్చి వెళ్ళాక కేసీఆర్ లో భయం మొదలైందని దీంతో ప్రజలను మభ్య పెట్టేందుకు భారతీయ రాష్ట్ర సమితి అనే జాతీయ పార్టీ తో కెసిఆర్ ముందుకు వస్తున్నారని మునుగోడు ఉప ఎన్నికల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మొత్తం మునుగోడు ఉప ఎన్నిక వైపు చూస్తున్నారని. దీంతో కెసిఆర్ ప్రజలను మభ్య పెట్టాలని భారతీయ రాష్ట్ర సమితి పేరు తో కొత్త నాటకం చేస్తున్నాడని అన్నారు. లిక్కర్ స్కాం,ఇరిగేషన్ ప్రాజెక్టుల స్కాం లో పడి కెసిఆర్ ప్రజాపాలన మరిచారని అన్నారు.ఒక నియంతృత పాలన ,కుటుంబ పాలన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేస్తున్నాడని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తన కుటుంబం ఆస్తులు,పార్టీ ఫండ్ పెంచుకుంటు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు.తెలంగాణ ను తాగుబోతు తెలంగాణ చేసింది సరిపోక తన కూతురు తో ఢిల్లీ లో మద్యం మాఫియా నడిపిస్తు దేశాన్ని నాశనం చేయాలని చూస్తున్నారన్నారు.తెరాస పార్టీ కేవలం కల్వకుంట్ల ఆస్తులు పెంచుకునే పార్టీ అన్నారు. డబ్బు సంచులతో మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని చంపాలని చూస్తున్నారని అన్నారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులని కెసిఆర్ చెప్పే గారడి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో రాజ గోపాల్ రెడ్డి కోవిడ్ సమయం లో నిరుపేదలకు ఎంతో సాయం చేశారని, నియోజకవర్గంలో ఎవరైనా చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకున్న గొప్ప వ్యక్తి కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. , మునుగోడు లో రాజ గోపాల్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని తెరాస నాయకులకు తెలిసిపోయిందన్నారు. మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి ఉప ఎన్నికలో ఎంత మెజార్టీ ఆలోచిస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ కింద నిరుపేదలకు టాయిలెట్స్ ,ముద్ర లోన్స్ కేంద్రం ఇస్తుందని అయుష్మన్ భారత్ కింద నిరుపేదలకు వైద్య కర్చు కేంద్రమే భరిస్తుందన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కరోన సమయంలో రేషన్ ద్వారా నిరుపేదలకు 10 కిలోల బియ్యం అందించి. ఇప్పుడు 15 కిలోలు అందిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని. ఈమధ్య ఒక మహిళ సోషల్ మీడియాలో బతుకమ్మ చీరలు బాగలేవని నిరసన తెలిపితే తన ఇంటి వద్దకు వెళ్లి ఖరీదైన చీర ను ఇచ్చి. కెసిఆర్ నీ పొగడమని టిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. అబద్ధపు ప్రచారాలు చేయడంలో టిఆర్ఎస్ పార్టీ దిట్ట అని హుజరాబాద్ లో కూడా ఈటల రాజేందర్ ను బదాలం చేయాలని ఆ ఊరు సర్పంచ్ తో తప్పుడు ప్రచారాలు చేశారన్నారు.ఇప్పుడు మునుగోడు లో కూడా అదే నడుస్తుందని దీన్ని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యం అని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, చౌటుప్పల్ మండల,మున్సిపల్, భాజపా శ్రేణులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతికి నిరసనగా ధర్నా : ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ ఎదుట కాంగ్రెస్ పార్టీ శుక్రవారంరోజు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించింది. ఈ సమావేశంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ధర్నాకు ముందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయలకు పైగా విలువైన మున్సిపల్ భూములు, భూ దస్తావేజులు చోరీకి గురైనాయని, భూకబ్జాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. 9 నెలలుగా మున్సిపల్ జనరల్ బాడీ సమావేశాన్ని సక్రమంగా నిర్వహించకపోవడం, మున్సిపల్ సర్వ సభ్య సమావేశాలు లేకుండా పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేయడంపై మున్సిపల్ కౌన్సిలర్లు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ప్రతిమ హాస్పిటల్ నీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే చల్లాతో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

పరకాల: వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గం దామెర మండలం పరిధిలోని ఆరెపల్లి వద్ద సీఎం కేసీఆర్ ప్రారంభించనున్న ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ ఇన్స్టిట్యూట్ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి సందర్శించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ .ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



## కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలు

వార్తా మిర్రర్, మల్కాజిగిరి : మహిళా గ్రూప్ సంఘాలను ప్రోత్సహిస్తూ మహిళల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినాయక నగర్ సంతోషి మా స్వశక్తి సంఘం ప్రెసిడెంట్ రాధ, రిసోర్స్ పర్సన్ పావని,టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి కృషీ అభినందనీయమని మహిళా గ్రూపు సంఘాల సభ్యులు కొనియాడారు. శుక్రవారం వినాయక నగర్ డివిజన్ నవ భారతి హై స్కూల్ దగ్గర బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రూపు సంఘాల మహిళలు,యువతులు,చిన్నారులు, ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలు కట్టుకొని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి తమదైన శైలిలో ఆట పాటలతో ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. వివిధ గ్రూపు సంఘాల మహిళలు,స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీజేపీ చౌటుప్పల్ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 కుత్బుల్లాపూర్ సర్కిల్ : మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో చౌటుప్పల్ మండల బీజేపీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ చౌటుప్పల్ మండల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సహా ఇంచార్జ్ జిట్టా బాలకృష్ణ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల స్ఫూర్తితో మునుగోడు లో జరిగే ఉపఎన్నికల్లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం వంటి విషయాల గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఎంపిపి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బుచ్చిరెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెరాస లో చేరికలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి దోర్నాల అంజయ్యతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలవిటల్ దోర్నాల రామస్వామి బాల భద్రయ్య కర్నాటి కృష్ణమూర్తి వీరితోపాటు 100 కుటుంబాల కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తెరాస లో చేరారు ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి తెరాస లోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల అధ్యక్షుడు గిర్కంటి నిరంజన్ గౌడ్ సర్పంచ్ మిర్యాల పారిజాత గోపాల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్సగొని పాండు ప్రధాన కార్యదర్శి వల్లకాటి అనిల్ కుమార్ మల్లేబోయిన లక్ష్మయ్య ఈపూరి శేఖర్ ఒంటెద్దు లింగాస్వామి బండి జగన్ గంగాదేవి రమేష్ పాల్గొన్నారు

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా కొలువైన అమ్మవారు



పరకాల: వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం రోజున నిత్యానిహికము స్కందమాత క్రమంలో అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకి దర్శనం ఇచ్చారు. కుంకుమేశ్వర స్వామి దేవస్థానం పూజారి కోమాళ్ల పల్లి సంపత్ కుమార్ శర్మ శైవాంగ పండితులు ఆచార్యత్వమున అమ్మవారి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు బండి శ్రీధరు,ఏకు రఘుపతి,ఎర్రం రాజు,పోచు సుజాత రాజు, రావలకొలను ప్రసాద్, కందుకూరి శ్రీధర్ ఈవో వెంకటయ్య, పూజారి నాగభూషణ శర్మ పరకాల భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సులను జయప్రదం చేయండి

### భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు



దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ : భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 19, 20, 21 తేదీలలో హనుమకొండ పట్టణంలో నిర్వహించే జాతీయ స్థాయి సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన సంఘం కరపత్రాలు (బ్రోచర్లు)దేవరకొండ పట్టణం లోని మందడి రత్నమ్మ జూనియర్ కాలేజి లో ఆవిష్కరించడం జరిగింది.. ఆవిష్కరించిన అనంతరం యూఏస్ పీ ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (యన్ఈపీ) పాలసీ పై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.జాతీయ విద్యా విధానం వల్ల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.42వ రాజ్యాంగ సవరణ లో విద్య కేంద్రం మరియు రాష్ట్రాల పరిధిలో ఉండేదని కానీ బిజెపి జాతీయ విద్యా విధానం పేరుతో హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. అలాగే దేశవ్యాప్తంగా విద్యా కాషాయకరణ చేయాలని తప్పుడు విధానం అవలంబిస్తుందని తెలిపారు. యూనివర్సిటీల స్వయంప్రతిపత్రికి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని దెబ్బతీయడంతోపాటు విద్యాహక్కు చట్టాన్ని నీరు గారిచే కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలలో అందరికీ సమాన విద్యా అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం పేద వర్గాలు తీసుకునే ఫెలోషిప్ ను రద్దు చేయడం బాధాకరమన్నారు. విద్యను దూరం చేస్తూ పైకి మాత్రం నీతులు వల్లించడం బిజెపికే చెందుతుందని ఎద్దేవా చేశారు. జాతీయ విద్యా విధానం వల్ల విద్య మరింత అంగడి సరుకుగా మారుతుందని కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేసుకోవడం కోసం ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానించి దేశీ యూనివర్సిటీ మూసివేయాలని కుట్రలు తిప్పి కొట్టాలని మేధావులు విద్యార్థులు గమనించాలని అన్నారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలను ఆర్ఎస్ఎస్ కేంద్రాలుగా మార్చే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఇలాంటి విధానాలతో దేశాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. బిజెపి యొక్క అనైతిక విలువలను దేశ ప్రజానీకం గమనించాలని పిలుపునిచ్చారు. ఈ జాతీయ సదస్సుకు అన్ని వర్గాల వారు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూఏస్పీఐ నాయకులు గణేష్ నాయక్, కోటేష్,శివ, స్వప్న, సరితా,అనూష, అంజలి, రమ్య, సంధ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు....

# టీకేఆర్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### విద్యార్థినులతో బతుకమ్మ ఆడిన కవిత, సబితా ఇంద్రారెడ్డి, తీగల అనిత హరినాద్‌రెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : టికేఆర్ కళాశాల ప్రాంగణంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లిసబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి లు హాజరయ్యారు. మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కల్వకుంట్ల కవితను సాదరంగా కళాశాల లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్ర్యమాన్ని ఉద్దేశించి జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణ ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యే బతుకమ్మ పేరును ఈరోజు ప్రపంచం నలుమూలలా గుర్తిస్తుందంటే కారణం కల్వకుంట్ల కవిత కృషి నేనని కొనియాడారు, స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణ మహిళలు పెద్ద ఎత్తున తమ స్వరాష్ట్ర ఆకాంక్ష ను ఢిల్లీ లో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి వినపడేలా బతుకమ్మ ఆట పాటలతో తెలియజేసారని తెలిపారు, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూలతో బతుకమ్మను చేసి పూజించే గొప్ప సంస్కృతి మనదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పండుగ పూట సుమారు కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేస్తుందని తెలిపారు. కల్వకుంట్ల కవిత కళాశాల విద్యార్తినులతో సరదాగా బతుకమ్మ ఆడి పాడి అలరించారు, ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థిని,విద్యార్థులతో పాటు కళాశాల సిబ్బంది, మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపిపి లు, ఎంపీటీసీలు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టీ స్టాల్ ను ప్రారంభించిన కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్

పరకాల : వార్త మిర్రర్ : పరకాలలోని రేణికుంట్ల మంజుల టీ స్టాల్ ఒకటో వార్డ్ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శనిగరపు నవీన్, ఏఎంసి డైరెక్టర్ నక్క చిరంజీవి, యూత్ నాయకులు ఎల్కటి సునీల్ ,మర్పట్ల మహేష్ ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చేతిపై... అద్భుతం

### అమ్మవారి రూపంలో ఆధునిక మహిళ బద్దుల కృష్ణ సాయి యాదవ్ చేతిపై వేసిన అద్భుతమైన టాటూ చిత్రం



## TRS పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్



వార్త మిర్రర్ కోరుట్ల, సెప్టెంబర్ 30 : నేడు కోరుట్ల టౌన్ మరియు కోరుట్ల మండలంలో గ్రామాలకు సంబంధించిన కోరుట్ల క్యాంపు కార్యాలయంలో 92, 10,672 రూపాయల విలువగల 92 కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు 5,31,500 రూపాయల విలువగల 62 CMRF చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన మన ప్రియతమ నాయకుడు లికల్వకుంట్ల సంజయ్ కుమార్. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సంజయ్. మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా మన ప్రభుత్వం లో అభివృద్ధి జరిగింది అన్నారు. డాక్టర్ సంజయ్

## దేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ వేణుధర్‌రెడ్డి



కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 30 వార్త మిర్రర్: కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో చింతకుంట్ల గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల పూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు చింతకుంట్లలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ కార్యదర్శి, పీపీసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహ అన్నదాన కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో హాజర య్యారు. ఈకార్యక్రమంలో చింతకుంట్ల యువత, పెద్దలు వేణుధర్ రెడ్డిని, మహఅన్నదాత వేణుధర్ రెడ్డి, వాసురెడ్డి శాలువాతో సత్కరించి గ్రామ ప్రజలు,యువత ధన్యవాదాలు తెలిపారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొర్ర నాగరాజు నాయక్, యువజన కాంగ్రెస్ దేవరకొండ నాయకులు మెయిన్ పాషా,అనిల్,ఆనంద్,రమేష్,ఎల్లయ్య పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వని కార్యదర్శులకు మెమోలు జారీ!

### రోజులు గడుస్తున్న సమాచారం ఇవ్వని పంచాయతీ కార్యదర్శులు



దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ : దేవరకొండ మండలంలోని ముదిగొండ, ఇద్దంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచులు ఎన్ని నిధులు ఎంత ఖర్చు పెట్టారో అని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టం 2005 ఆర్టిఐ కింద కోరిన సమాచారం ఇవ్వవలసిందిగా సంజాయిషి కోరుతూ పంచాయతీ సెక్రెటరీ ఆర్టిఐ అప్పిలేటు అధికారి కి 12-09-2022 రోజున సమాచార నిమిత్తం ఆర్జీ పెట్టడం జరిగిందని అన్ని ఆర్టిఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ర కిషన్ నాయక్, తెలిపారు, కానీ పంచాయతీ అప్పి లేట్ అధికారులు స్పందించకపోవడం తో ఇట్టి విషయాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి తెలియపరచడంతో తేదీ 26 -09 -2022 నాడు సదరు కార్యదర్శులను ఎంపీడీవో పిలిసి పైన సమాచార చట్టం ప్రకారం కోరిన సమాచారం 29-09-2022 వరకు పూర్తి సమా చారం ఇవ్వవలసిందిగా సదరు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఎంపీడీవో ఆదేశాలను కూడా ఖాతరు చేయకుండా నేటి వరకు సమాచారం ఇవ్వనందున ముదిగొండ, ఇద్ధంపల్లి ,కార్యదర్శులకు మెమోలు ఇవ్వడం జరిగిందని, ఎంపీడీవో శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార చట్టం ఆర్టిఐ రాష్ట్ర నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాలనీలో ఘనంగా అన్నదానం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ అంబేద్కర్ కాలని లో నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆరవ రోజు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కు 13 వ వార్డు కౌన్సిలర్ తేజావత్ రాజా నాయక్ ముఖ్య అతిధి గా విచ్చేసి అన్నదానం కార్యక్రమం ను ప్రారంభించారు ఉత్సవ కమిటీ మెంబర్లు ఆయనను ఘనంగా సన్మానించారు. కమిటీ మెంబర్లు..గుండా పద్మ,సోమగాని భద్రమ్మ, పుట్టా సత్యావతి,పులి నాగమణి, బండారు కోటేశ్వరి, నర్సింగ్ మంగమ్మ,నర్సింగ్ శాంతి,పులిపాటి త్రివేణి,రాళ్ళబండి ఉషా,భవాని,సావిత్రి,కిరణ్,రము, లక్ష్మన్, రాజు,మాధవ్, ఉపేందర్,ప్రవీణ్,సతీష్, ప్రేమ్,రోహిత్, విజయ్, గోపి, హనుమంతు, రవి, వీరబాబు, నర్సింహారావు, రాజు, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## బతుకమ్మ ఘాట్, హైదరాబాద్‌లో జరిగే సగర బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

### సందుపట్ల స్వప్న రామ్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ సంప్రదాయం పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ ను ప్రతి ఏటా "తెలంగాణ సగర సంఘం" ఎంతో ఘనంగా నిర్వహిస్తుంది. ఈసారి కూడా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆదేశానుసారం రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు మహేశ్వరి సగర, ప్రధాన కార్యదర్శి స్రవంతి సగర, కోశాధికారి పల్లవి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. "తెలంగాణ సగర మహిళా సంఘం" రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందుపట్ల స్వప్న రామ్ సాగర్. మాట్లాడుతూ.. అన్ని జిల్లాల సగర మహిళా కమిటీలకు శనివారం సాయంత్రం 5:00 గంటల నుండి హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై గల బతుకమ్మ ఘాట్ లో తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు 2022" వేడుకకు అన్ని జిల్లాల నుంచి మహిళలు, చిన్నారులు బతుకమ్మ లతో పాటుగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038